TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :24 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.18.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# రైజింగ్-2047కు దిశా నిర్దేశం



అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం రైజింగ్ తెలంగాణ -2047 నినాదాన్ని ప్రభుత్వం ఎత్తుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి సారించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబరు 9న ప్రజల ముందు ఉంచుతామని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. యూపీఏ హయాంలో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఆ కౌన్సిల్ ఇచ్చిన సలహాలు సూచనలతోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ, ఆహార, అటవీ, సమాచార హక్కు చట్టాలను నాటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పుడు అదే తరహాలో రాష్ట్రంలో సైతం ఒక సలహా మండలిని ఏర్పాటు చేయడం ద్వారా.. దీర్ఘకాలంలో తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం.

అందుకే ఆయా రంగాల్లో నిపుణులైన ప్రముఖుల అభిప్రాయాలు, తెలంగాణ ప్రజల అవసరాలు, వనరుల ప్రాతిపదికన విజన్ డాక్యుమెంట్‌ను రూపొం దిస్తున్నట్టు తెలిసింది. ఇందుకనుగుణంగా ప్రభు త్వానికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలను ఇస్తూ, ఎప్పుడైనా ఎక్కడైనా లోపాలు తలెత్తి, పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్ది, దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా దేశంలోని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో ఒక ఉన్నతస్థాయి సలహా మండలి (హై పవర్డ్ అడ్వైజరీ కౌన్సిల్)ని ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. సంబంధిత ఆర్డర్‌ను జులై 25న ప్రభుత్వం ఆమోదించింది. ఆర్బీఐ మాజీ గవర్నర్లు, ప్రముఖ ఆర్థిక వేత్తలు డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, డాక్టర్ రఘురామ్ రాజన్, సామాజిక కార్యకర్త, ఆర్టీఐ యాక్టివిస్ట్ అరుణా రారు, సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత నిపుణురాలు ప్రొఫెసర్ జయతీ ఘోష్, హక్కుల కార్యకర్త, ప్రముఖ న్యాయవాది హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మంది ఈ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు వారితో ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. కౌన్సిల్‌లో ఉండటానికి వారందరూ అంగీకరించినట్టు తెలిసింది. రాష్ట్రంలో పరిపాలన, ఆర్థిక, విద్య, సాంకేతిక, పర్యావరణ, సామాజిక న్యాయం తదితరాంశాలను ఈ కౌన్సిల్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తుంది. ఇందుకవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందించనుంది. కాగా విజన్ డాక్యుమెంట్ -2047కు సంబంధించిన క్యాబినెట్ నోట్‌ను జూన్ 23న ప్రభుత్వం ఆమోదించింది. దానిపై ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పలు రంగాల్లోని నిపుణులు వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు.

**మూడు భాగాలుగా విజన్ డాక్యుమెంట్**

అనుకున్న లక్ష్యాలను త్వరితగతిన సాధించేందుకు వీలుగా సలహా మండలి ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు చేసింది. ఇందులో భాగంగా విజన్ -2047ను స్వల్ప కాలిక (2025-30), మధ్యకాలిక ((2030-39), దీర్ఘకాలిక (2039-47) అనే మూడు భాగాలుగా విభజించారు. స్వల్పకాలిక లక్ష్యాల సాధన కోసం అన్ని శాఖలు ప్రతి ఆర్నెల్లు, ఏడాదికి టార్గెట్లను నిర్దేశించుకుని పని చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధి తర్వాత వాటిపై సమీక్షలు చేయాలని కౌన్సిల్ ప్రతిపాదించింది. ఈ క్రమంలో తలెత్తే భౌతిక, ఆర్థిక, సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించుకోవాలని సూచించింది.

**రైతులు, మహిళలు, యువత అభివృద్ధే లక్ష్యం**

విజన్ డాక్యుమెంట్‌లో ప్రధానంగా రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువతపై ఫోకస్ చేసినట్టు సమాచారం. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేయటం, రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చూడటమనేది డాక్యుమెంట్‌లో మొదటి లక్ష్యంగా ఉంది. తెలంగాణలోని కోటి మంది మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయించాలన్నది రెండో లక్ష్యం. స్థానికంగా ఉండి చిన్న చిన్న పనులు, చేతి వత్తులు, కుటీర పరిశ్రమల్లో పని చేస్తూ, మెరుగైన వేతనాలను పొందేలా మహిళలను తీర్చిదిద్దాలని డాక్యుమెంట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఇక యువతకు విద్య, క్రీడలు, నైపుణ్యాల్లో తర్ఫీదునిచ్చి, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటం, చిన్న చిన్న పారిశ్రామికవేత్తలుగా వారిని తీర్చిదిద్దటమనేది మూడో లక్ష్యంగా ఉంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకోవటం, సామర్థ్యాలను మెరుగు పరచటం, పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందించటం ద్వారా ఎనీమియాతోపాటు ఇతర రుగ్మతల నుంచి వారిని బయట పడేయటం డాక్యుమెంట్‌లోని నాలుగో లక్ష్యం. వీటితోపాటు గ్రీన్ ఎనర్జీ, సుస్థిర వ్యవసాయం, సుస్థిరాభివద్ధి కోసం గ్రీన్ అర్బన్ ప్లానింగ్ కూడా అందులో కీలకాంశాలుగా ఉన్నాయి.

# అధిక వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ శ్రీకాంత్....



కుస్లీలో ప్రజలతో మాట్లాడుతున్న తాసిల్దార్ శ్రీకాంత్


నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లీ అంజనీ గొల్లమడ భామ్ని నందన్ గ్రామాలను సందర్శించిన తాసిల్దార్ శ్రీకాంత్, తన సిబ్బందితో గ్రామాల్లో పర్యటించి అధిక వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని వర్షం వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుమలత, రికార్డ్ అసిస్టెంట్ రాములు, సాయన్న, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, గంగజల, వెంకటేష్, సంస్కృతి, పాల్గొన్నారు

# 21న ఓయూలో హాస్టల్స్ ప్రారంభం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 21న జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ మేరకు ఆదివారం ఆ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని సీఎం నివాసంలో ఆయన్ను కలిసి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఓయూలో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1,200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు హాస్టల్స్‌ను ప్రారంభించి, గిరిజన సంక్షేమం శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సీఎం చేతులమీదు గా జరుగనున్నది. ఇప్పటికే ఓయూలో ఉన్న 25 హాస్టళ్లలో 7,223 మంది విద్యార్థులకు వసతి ఉండగా సీఎం చేతుల మీదుగా ప్రారంభించే హాస్టల్స్ అదనపు వసతిని సమకూర్చనున్నాయి. ఇదే కార్యక్రమంలో దాదాపు రూ.10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులకు కూడా సీఎం ప్రారంభించనున్నారు. అదే రోజు ఓయూలో ఉన్న టాగూర్ ఆడిటోరియంలో వెయ్యి మంది ప్రొఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు-ప్రభుత్వ ప్రణాళిక" అనే విషయంపై సీఎం ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు.

# నీళ్లను సముద్రంలోకి వదిలేస్తున్నారు



సిద్దిపేట :అమృత్ తెలంగాణ: 'నీళ్ల విలువ రైతులకే తెలుస్తుంది రేవంత్ రెడ్డికి, ఉత్తమకుమార్ రెడ్డికి తెలియదు. స్వతహాగా కేసీఆర్ రైతు కాబట్టి ఆయనకు నీటి విలువ తెలుసు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాల కోసం రైతులపై పగ ప్రతీకారం తీర్చుకుంటున్నదని అన్నారు. అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలి తప్ప కీడు చేయకూడదన్నారు. కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదులుతూ ప్రాజెక్టను పడావు పెట్టిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో 62 వేల క్యూసెక్కుల వరద వస్తున్నదని అన్నారు. నంది మేడారంలో కట్క ఒత్తితే రోజుకి రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరులో పడతాయని, వారం రోజుల కిందనే ఈ విష యాన్ని ఉత్తమకుమార్ రెడ్డికి తెలుపుతూ ఉత్తరం రాశానన్నారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయని, చెరువులన్నీ ఖాళీగా ఉన్నాయని, నీళ్లను ఒడిసి పట్టి, వెంటనే మోటర్లు ఆన్ చేయండి అని ప్రభుత్వానికి విన్నపం చేసినా ఆన్ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఎల్లంపల్లి గేట్లెత్తి నీళ్లను సముద్రంలోకి వదులుతున్నారన్నారు. ఇది రాష్ట్రప్రభుత్వ క్రిమినల్ నిర్లక్ష్యమని వ్యాఖ్యానించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో 60 శాతం డ్యాములు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తోందని ప్రశ్నించారు. అన్నపూర్ణ కెపాసిటీ మూడున్నర టీఎంసీలు.. అందులో ఉన్నది కేవలం ఒక టీఎంసీ నీళ్లు మాత్రమేనని, రంగనాయక సాగర్ కెపాసిటీ 3 టీఎంసీలకు ఒక టీఎంసీ, మల్లన్న సాగర్ కెపాసిటీ 50 టీఎంసీలకు 10 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్ కెపాసిటీ 15 టీఎంసీలకు 4 టీఎంసీలు, బస్వాపూర్ 12 టిఎంసిలకు అర టీఎంసీ ఉన్నాయని అన్నారు. ఎస్సారెస్పీలో 61 టీఎంసిలు వచ్చాయనీ, వరద కాలువ ఓపెన్ చేసి మిడ్ మానేరు ఎల్ఎండి ఎందుకు నింపడం లేదని ప్రశ్నిం చారు. అసలు ఇరిగేషన్‌శాఖకు మంత్రి ఉన్నాడా అని ఎద్దేవా చేశారు. 30 టీఎంసీల మిడ్ మానేరులో ఉన్నది కేవలం 10 టిఎంసిలే, ఎల్ఎండిలో కూడా 24 టీఎంసీల్లో కేవలం ఏడుటీఎంసీలు మాత్రమే ఉన్నాయనీ అన్నారు. ఈ రిజర్వాయర్‌లను నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంట పండుతుందన్నారు. ఎల్లంపల్లిలో ఏడు మోటార్లు నడిపితే 22,000 క్యూసెక్కులు మిడ్ మానేరుకు వస్తాయని ఎందుకు మూడు మోటార్లే నడుపుతున్నారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో హైడెల్ పవర్ ఉచితంగా ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో రోజుకు 42 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి అవుతున్నదని అన్నారు. మోటర్లు ఆన్ చేయడం చేతకాకపోతే తామే వేలాదిమంది రైతులతో కదిలి వెళ్లి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు.

# ప్రాజెక్టుల్లోకి వరద ఉధృతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయని ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు వరద నీరు వచ్చిచేరుతోంది. దీంతో జలకళ నిండుకుండలా సంతరించుకుంది. మహారాష్ట్ర పరిసర ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు నమోదు కావడంతో ఎస్సారెస్పీలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. బాలేగావ్ నుంచి 1,20,000 క్యూసెక్కులు, నిర్మల్ జిల్లా నుంచి 20వేల క్యూసెక్కులు, నిజామాబాద్ జిల్లా నుంచి పదివేల క్యూసెక్కులు వరద ప్రాజెక్టులోకి కొనసాగు తుండగా.. స్థానికంగా కురుస్తున్న వర్షాలకు వెయ్యి క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1,51,000 క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం.. 1086.80 అడుగులు 65.867 టీఎంసీల నీటిమట్టం కలిగి ఉంది.


**నేడు నిజాంసాగర్ గేట్లు ఎత్తే అవకాశం..**

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి 49,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్ట్ ఏఈఈ సాకేత్, అక్షరు ఆదివారం తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 13.000 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. సోమవారం ఏ సమయానికైనా ప్రాజెక్ట్ నిండే అవకాశం ఉన్నందున వరద గేట్ల ద్వారా నీటిని మంజీరా నదిలోకి వదలనున్నట్టు తెలిపారు. పోచారం ప్రాజెక్టులోకి ఆదివారం భారీగా వరద కొనసాగుతున్నట్టు ప్రాజెక్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుంచి 3954 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

**మళ్లీ సాగర్‌లో 22 గేట్ల ఎత్తివేత**

నాగార్జునసాగర్ జలాశయం నుండి మరోసారి ఆదివారం 22 గేట్ల ద్వారా అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ స్పిల్‌వే ద్వారా 1.71 లక్షల నీరు విడుదలవుతోంది. ఇన్ ఫ్లో 1.98 లక్షల క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2.11 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ఆదివారం సాయంత్రానికి 586.70 అడుగులకు ఉంది. ప్రస్తుతం శ్రీశైలంలో 885 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గాను 881.40 అడుగుల మేర ఉంది. శ్రీశైలం జలాశయం నుండి మూడుగేట్లను 10 అడుగుల మేరకు ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు.

# అధిక వర్షాలతో దెబ్బతిన్న నందన్ రోడ్డును పరిశీలిస్తున్న. ఎంపీ ఓ తిరుపతిరెడ్డి




అధిక వర్షాలతో ప్రమాదం పొంచి ఉన్న నందన్ రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీ ఓ




నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న డ్రైనేజీని తన సిబ్బందితో కలిసి పనులు చేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంతో పాటు నందన్ రోడ్డుకు అధిక వర్షాలతో ప్రమాదం పొంచి ఉండడంతో ఎంపీ తిరుపతిరెడ్డి, తన సిబ్బందితో కలిసి రోడ్డు పరిస్థితిని పరిశీలించారు, తన సిబ్బందితో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారు అధిక వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని వర్షం వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శిలు వెంకటేష్, కృష్ణ కైలాస్, పాల్గొన్నారు

## ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన కుండపోత వర్షంతో వేల ఎకరాల్లో పంట నష్టం తో పాటు రోడ్లు, వంతెనలు దెబ్బ తినడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



బ్రిడ్జి వద్ద ఇసుకపోయిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : శనివారం భారీ వర్షంతో దెబ్బతిన్న వరద ముంపు ప్రాంతాలలో ఆదివారం ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, తంతోలి, చించుగాట్, లోకారి, వన్ వాట్ తదితరుల ముప్పు ప్రాంతాలలో పర్యటించారు. వాగులు వంకలు దాటుతూ, నడుమంటి నీటిలో నుండి వెళ్లి పలు గ్రామాల్లో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కోతకు గురైన రోడ్లను పరిశీలించి స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి స్వయంగా ఎమ్మెల్యే గుల్లాలతో మట్టిపోసి తాత్కాలికంగా రాకపోకలకు సౌకర్యాన్ని కల్పించారు. మరోవైపు భారీ వరదతో కోతకు గురైన రోడ్డు వద్ద వెళ్లలేని పరిస్థితుల్లో కర్రలు వైర్ల సాయంతో బ్రిడ్జి ఎక్కి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. అదేవిధంగా అల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. వందల ఎకరాల్లో ఈపుగా పెరిగిన పత్తి పంట మొక్కలు నీట పాలు కావడంతోపాటు పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఎమ్మెల్యేతో తమ ఆవేదనను వెళ్ళగక్కారు. దింతో రైతులు అధైర్య పడవద్దు అంటూ అన్నివిధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఎకరానికి 40 నుండి 50 వేల పెట్టుబడి పెట్టి మరో నెల రోజుల్లో చేతికందే పంట నీట మునగడం రైతులను తీవ్ర నష్టానికి గురిచేసిందన్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనా వేయాలని సూచించారు. మారుమూల గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లు వంతెనలకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టాలని సీఎంను కోరారు.

ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు దయాకర్ మాళవి రాజు శ్రీకాంత్ హనుమంతు దావలత్ ప్రసాద్ కిరణ్ స్థానిక ప్రజలు ఉన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవం ఇస్కాన్ మెట్ పల్లి శ్రీ రాధా గోవర్ధనధారి ఆలయం లో గోకులాష్టమి కార్యక్రమాలు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 17 మెట్ పల్లి –కోరుట్ల మధ్యలో హరే కృష్ణ రోడ్డు, పెద్దపూర్ క్యాంప్ గురుకుల స్కూల్ దగ్గర, చౌలమద్ది శివారులో గల ఇస్కాన్ మెట్ పల్లి శ్రీ శ్రీ రాధా గోవర్ధన ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవం అద్భుతంగా, అంగరంగ వైభవంగా జరిగింది వర్షాన్ని కుడా లెక్కచేయకుండా ఉత్తర తెలంగాణా లోని చాలా ప్రాంతాల నుండి చుట్టుప్రక్కల మండల మరియు గ్రామాల నుండి వేలాదిగా భక్తులు పోటేత్తారు. భగవంతుడి దివ్యమైన దర్శనం తో, హరినామ సంకీర్తనలతో మందిరం, మందిర పరిసరాల లో గొప్ప ఆధ్యాత్మిక భావనలో భక్తులు పరవశించిపోయారు. భక్తులు మందిరం అంతటా లక్ష పుష్పాలతో అలకరించారు భగవంతుడి గర్భగుడి లో అనేక రకాల పుష్పా లతో, ఆభరణాలతో రాధా గోవర్ధనధారిని అద్భుతంగా అలంకరణ చేశారు, కనివిని ఎరగని విధంగా అద్భుతమైన దర్శనం తో, మరియు హరినామ సంకీర్తన లతో భక్తులు అందరూ తన్మయత్వం తో ఈ భౌతిక మాయ లోకాన్ని మరచి ఆధ్యాత్మిక జగత్తు యొక్క దివ్యమైన ఆనంద భావాన్ని పొందారు. ఇస్కాన్ మెట్ పల్లి నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ ద్వారా ప్రవచనం జరిగింది, శ్రీ కృష్ణ జన్మ వృత్తాంతం, భగవంతుడి ప్రకటన ఉద్దేశం గురించి వివరించారు. సాయంత్రం 6 గం ల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, సంకీర్తనలు, అభిషేకం, మరియు అష్టమి తిధి ప్రథమ దివ్య దర్శనం, ప్రథమ దివ్య హారతి అర్ధరాత్రి 12గం ల నుండి జరిగింది. భక్తులు భగవంతుడి ప్రత్యేక దివ్య దర్శనం, సంకీర్తన లతో నృత్యం చేస్తూ గొప్ప ఆనందం పొందారు. అనంతరం భక్తులకుదివ్య ప్రసాద వితరణ జరిగింది. ఈ రోజుఇస్కాన్ ఆలయంలో ఇస్కాన్ ఫౌండర్ ఆచార్య శ్రీలప్రభు పాదులవారి ఆవిర్భావ మహోత్సవం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నందోత్సవము కార్యక్రమం జరుగును.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ హ్యాండ్ క్యాప్ కాలనీ, GS ఎస్టేట్ ప్రాంతాలను పరిశీలించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నిన్న కురిసిన భారీ వర్షాల ప్రభావం నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని హ్యాండ్ క్యాప్ కాలనీ, GS ఎస్టేట్ ప్రాంతాలను , అదిలాబాద్ రూరల్ గ్రామపంచాయితీ యశ్వంత్ గూడ నుండి భర్నూర్ వరకు తెగిన చెరువు (తీన్ నాళల)తేడిపోవడంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదివారం స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ , ఎస్పీ మాట్లాడుతూ

ఉదయం గౌరవనీయులు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, వర్షాల కారణంగా జరిగిన పంట నష్టం, ఇళ్లలోకి నీరు చేరి, తదితర ఘటనలపై పూర్తి సమాచారం సేకరించి, SDRF మార్గదర్శకాలను అనుసరించి తగిన సహాయం అందించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. వర్షాల వల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడా పెద్ద స్థాయిలో నష్టం జరగలేదని పేర్కొన్నారు. అయితే, మరో 3–4 రోజుల పాటు వర్ష సూచనలు ఉన్నందున, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లో లైయింగ్ ఏరియాలు, నీరు పొంగి ప్రవహించే ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు ఫీల్డ్‌లో ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెన్ గంగా నది ప్రవాహం పెరిగిన నేపథ్యంలో, బోరజ్ మండలం, జైనథ్, బేలా మండలాల్లో , వాటి పరిసర గ్రామాల్లో నీటి ప్రవాహం ముప్పు ఉందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో అధికారులను అప్రమత్తం చేసి, ప్రజలను ముందుగానే హెచ్చరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదిలాబాద్ రూరల్ (తీన్ నాళాల) రెండు చెరువులు కొత్తగూడ, యపల్ గూడ గ్రామపంచాయితీ యశ్వంత్ గూడ నుండి భర్నూర్ వరకు చెరువుకట్ట తెగిపోవడం తో ఆ ప్రాంతాన్ని సందర్శించి ,

చెరువులు తెగిపోవడం తో పంట చేలలో వరద నీరు చేరి పంట నష్టం ప్రాథమికంగా సుమారుగా 350 ఎకరాలు నష్టం అంచనా వేయడం జరిగిందనీ,ఈ సందర్భంగా పంట నష్టం వివరాలు సర్వే నిర్వహించి తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక సమర్పించే చర్యలు ముమ్మరం చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనా వేయాలని వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామిని ఆదేశించారు. అధికారులు మారుమూల గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లు వంతెనలకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చోట్ల మెడికల్ క్యాంప్ నిర్వహించాలని, ఈ సందర్భంగా పలు కాలనీలలో ఏర్పాటు చేసిన మేడికల్ క్యాంప్ లను జిల్లా కలెక్టర్ ఎస్పీ లు పరిశీలించారు. అలాగే ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, AE, DE, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

### సర్వ మానవాళికి దిక్సూచి చూపింది కృష్ణ భగవానుడే : బోరంచు శ్రీకాంత్ రెడ్డి





బోరంచు శ్రీకాంత్ రెడ్డిని శాలువతో సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సంఘ భవనంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీ కృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో కలిసి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజా రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి కిరణ్ యాదవ్, యాదవ జిల్లా సంఘం అధ్యక్షులు హనుమండ్లు యాదవ్ , బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ అడే గజేందర్ తదితరులతో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని పూజాది కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. పెద్ద సంఖ్యలో యువత, యాదవ సంఘం పెద్దలు, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వ మానవాళికి దిక్సూచి చూపిన కృష్ణ భగవానుడి కృష్ణాష్టమి వేడుకలు ఇంత పెద్ద ఎత్తున జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తుండటంపై సంఘం సభ్యులను అభినందించారు. ప్రజా ప్రభుత్వం యాదవ కులస్తుల, గొల్ల కురుమల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమ పథకాలను తీసుకునివెళ్తూ వారి సంక్షేమానికి బాటలు వేస్తోందన్నారు. కార్యక్రమంలో కేమ శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, రెండ్ల రాజన్న, నలిమెల నవీన్ రెడ్డి, సురేష్ కుదురుపాక, అక్షయ్, దినేష్, తోకలా గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆదివారం కడెం ప్రాజెక్టు, పాండాపూర్ - రాంపూర్ వంతెనలు, పంట పొలాలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గ్రామస్తులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలలో వరద నీరు చేరిందని తెలిపారు. ఈ నెల 20 వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటలకు నష్టం వాటిల్లితే రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కడెం, స్వర్ణ, శ్రీరాంసాగర్ తదితర ప్రాజెక్టుల్లో నీరు అధికంగా చేరుతుండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారని చెప్పారు. చేపలు పట్టేవారు, రైతులు, పశువుల కాపరులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశముందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యశాఖ ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అవసరమైన సేవలు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, వైద్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ, సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టులలోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో సమీప గ్రామాల ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ నీటిని దిగువకు వదలడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన ప్రతి మండలంలో ఎన్ డి ఆర్ ఎఫ్, బెటాలియన్, పోలీస్, రెస్క్యూ టీములు సిద్ధంగా ఉన్నాయని, 24 గంటలు కంట్రోల్ రూమ్ (9100577132) అందుబాటులో ఉందని తెలిపారు. వాగులు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు, మత్స్యకారులు, అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళవద్దని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు గోవింద్, శ్రీనివాస్, అంజి ప్రసాద్, రమణ, డా. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం , ఏవరు కూడా అధైర్య పడొద్దు - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

### జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు భారీ వర్షాల కారణంగా బోథ్ నియోజకర్గంలో జరిగిన నష్టాన్ని, ప్రస్తుత తాజా పరిస్థితులను వివరించా - ఆడే గజేందర్



పంటను పరిశీలిస్తున్న ఆడే గజేందర్ మరియు డిసిబివి చైర్మన్ అడ్డి బోజరెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి, నిప్పని,భీంపూర్, గోనె, వడూర్, దన్నోరలో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి తో కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ రెండు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను భీంపూర్ మండలంలో జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకుంటాం అని ఎవరు అధైర్య పడొద్దు అని తెలిపారు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను కలిసి వారి పంట పొలాలను పరిశీలించి దైర్యం చెప్పారు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారని బోథ్ నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తుత పరిస్థితులను వివరించానని తెలిపారు దాదాపుగా 10 నుంచి 15 వేల ఎకరాలు పంట నష్టపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో కలిసి నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయించాలని తెలిపారు మరియు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను కూడా ఇంజనీర్ డిపార్ట్మెంట్ నుండి వివరాలు సేకరించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరగా మరమ్మతులు చేసే విధంగా చూస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్ కామని అశోక్, దాసరి రమేష్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కౌడల నారాయణ, కౌడల సంతోష్, దండే సుదర్శన్, రేణుకుంట్ల శ్రీనివాస్, జె వెంకటరెడ్డి, అన్ను పటేల్, మాజీ సర్పంచ్ కృష్ణ, మతీన్ పటేల్, సోనే రావు, కాంత రావు,%ష్ట్రజ% ముశ్రన్, తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు - జిఎన్ఆర్ కాలనీ పరిశీలన





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదివారం పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీలో ప్రత్యక్షంగా పర్యటించి, పరిశీలించారు. కాలనీలో వరద నీరు ప్రవహించడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా భారీ వర్షాలతో కాలనీలో చేరిన వరద నీరు, తలెత్తిన ఇబ్బందులను కాలనీవాసులు అధికారులకు వివరించారు. కాలనీలో వరద నీరు ప్రవహించినప్పుడు నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు చేపడుతున్న సహాయక చర్యలపై ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు.

తక్షణ చర్యలకు సిద్ధం – ప్రత్యేక అధికారి

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపడుతున్నామని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. కాలనిలో వరదనీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్

కాలనీలో వరద నీరు ప్రవహించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎన్డిఆర్ఎఫ్ టీములు సిద్ధంగా ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9100577132 ను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## ఉత్సవాల్లో మహిళలతో కలసి నృత్యం చేసిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు బొకే ఇస్తున్న బంజారా నాయకులు



చిన్నపిల్లలతో ఎమ్మెల్యే అనిల్ యాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో జరిగిన బంజారా తీజ్ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా బంజారా సోదరులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మహిళలతో కలిసి తీజ్ తెంపారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బంజారా సాంప్రదాయాన్ని అందరూ కాపాడాలని ఎన్ని పనులు ఉన్న సమాజానికి సమయం అందరూ కేటాయించాలని అన్నారు. అనంతరం ఇటీవలే IAS గా నియామకం అయిన సాయి చైతన్య సంఘ సభ్యులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఆరు గొర్రెలు మృతి.



లారీ కింద పడి మృతి చెందిన గొర్రెల కళ్లెబెరాలు



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి లో రోడ్డు ప్రమాదంలో ఆరు గొర్రెలు అక్కడికక్కడే మృతి పోలీసులు స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం నర్సాపూర్ జి గ్రామానికి చెందిన జడ్ల రవి, గొర్రెలను గ్రామ శివారులోని పశుగ్రాసానికి తీసుకువెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఎన్ హెచ్ 61 జాతీయ రహదారి దాటిస్తుండగా రాజస్థాన్ కు చెందిన లారీ డ్రైవర్ సరూపురి అనే వ్యక్తి అతి వేగంగా తన లారీని అజాగ్రత్తగా నడుపుతూ గొర్రెల మందను ఢీకొట్టగా ఆరు గొర్రెలు అక్కడికక్కడే ప్రమాద స్థలంలో మృతి చెందడం జరిగింది మరికొన్ని గొర్రెలకు గాయాలు కావడంతో జెడ్ల రవి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఎస్సై గణేష్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేయాలి.**
**మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలి.**
**గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదు.**
**https://policeportal.tspolice.gov.in/index.htm**
**రానున్న వినాయక చవితికి మొదలే వివరాల నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలి.**
**పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలి.**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా నందు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

# భారీ వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం బోరంచు శ్రీకాంత్ రెడ్డి



వర్షం నీరులో పంటను పరిశీలిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





పత్తి పంటను పరిశీలిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలతో నష్టపోయిన ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈ సందర్భంగా తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూసెల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే వరదలతో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి ప్రభుత్వం పక్షాన నష్టపరిహారం అందేలా ఇంచార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు దృష్టికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషిచేస్తామని అన్నారు. వారి వెంట శ్రీనివాస్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, సందీప్ రెడ్డి, గణేష్, నలిమెల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న,, అక్షయ్, దినేష్, వినాయక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బోథ్ నియోజకవర్గంలోని చివరి గ్రామాలైన (మహారాష్ట్ర బార్డర్) కరంజి, గోముత్రి, అంతర్గం గ్రామంలో పర్యటించి బాధితులను దైర్యం కల్పించిన ఆడే గజేందర్



పెనుగంగా నదిని పరిశీలిస్తున్న ఆడే గజేందర్



జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను, ఇళ్ళను పరిశీలించి బాధితులకు దైర్యం కలిపించి, ప్రభుత్వం నుండి ఆదుకుంటాం అని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి తో కలిసి భరోసా కల్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోరిక మేరకు వారి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు . ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


# అప్రమత్తంగా ఉండండి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



అదిలాబాద్ రూరల్ గ్రామపంచాయితీ యశ్వంత్ గూడ నుండి ఖుర్నూర్ వరకు చెరువుకట్ట తెగిపోవడం తో ఆదివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు సందర్శించి పరిశీలిస్తున్న దృశ్యం







మంత్రి జూపల్లి కృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ తో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో మాట్లాడుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై ఆదిలాబాద్, నిర్మల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్ధేశం చేశారు. రిజర్వాయర్లకు సంబంధించిన ఇన్ ఫ్లో అవుట్ ఫ్లోల గురించి ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టంపై నివేదిక తయారు చేయాలని సూచించారు. చెరువులకు, కాల్వలకు గండ్లు పడినట్లైతే వెంటనే వాటిని పూడ్చివేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని చెప్పారు. ఎగువన కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో పెన్ గంగా ఉదృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల దృష్టి పెట్టాలన్నారు. వరద నీరు నిలిచి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలానే త్వరతగతిన సహాయక చర్యలు చేపట్టాలని, ప్రభావిత మండలాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఆర్ డబ్ల్యుఎస్, హెల్త్ అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని మంత్రి కోరారు.

# ప్రజావాణి రద్దు

రాగాల రెండురోజులు మరో అల్పపీడనం వల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు జిల్లా పాలనాధికారి రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బంగాళాఖాతంలో ఈ నెల 18, 19 తేదీల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన సందర్భంగా వీటి ప్రభావంతో రాగల రోజుల్లో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం, మంగళవారం 18, 19 తేదీల్లో అత్యంత అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యం లో రేపటి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రేపటి ప్రజావాణి రద్దు చేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి కలెక్టరేట్ కు రావద్దని కోరారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని అన్నారు. భారీ వర్షాలు కారణంగా ఏమైనా సందేహాలు, సలహాలకు కలెక్టరేట్ కంట్రోల్ నెంబర్ కు 18004251939 కాల్ చేయాలనీ తెలిపారు

## భారీ వర్షాలతో సోమవారం ప్రజావాణి రద్దు. - జిల్లా కలెక్టర్.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా జిల్లాలోని పలు మండలాల్లో నీటి ముట్టడి, రహదారుల దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తడంతో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం వచ్చే సోమవారం యథావిధిగా నిర్వహించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కడెం ప్రాజెక్టు లో గల్లంతయిన వ్యక్తి కోసం ముమ్మర గాలింపు చర్యలు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : డ్రోన్ల సహాయంతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి దగ్గరుండి పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ కడెం ప్రాజెక్టు దిగువ భాగాన చేపలు పట్టడానికి వెళ్ళిన గంగాధర్ అనే జాలరి కోసం జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపీఎస్ గారు డ్రోన్ల సహాయంతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దగ్గరుండి అక్కడి పరిస్థితిని దగ్గరుండి డ్రోన్ ల సహాయంతో పర్యవేక్షించడం జరిగింది.మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యాన్ని ఇస్తూ వీలైనంత తొందరగా వెతికి పట్టుకుంటాము అని చెప్పటం జరిగింది.

## గణపతి మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం.

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్క మండప కమిటీ సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి.
ముఖ్యఅతిథిగా పాల్గొననున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.
ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని
గణపతి మండపాల కమిటీ సభ్యులు విధిగా రావాలని మనవి.
ఉదయం 10:30 గంటలకు స్థానిక తనిషా గార్డెన్, దస్నాపూర్ లో సమావేశం ప్రారంభం.








ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు చర్యలో భాగంగా గణపతి మండప కమిటీ సభ్యులు హిందూ ఉత్సవ సమితి సభ్యులతో జిల్లా పోలీసుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని గణపతి మండప నిర్వహకులకు మండపాల ఏర్పాటుపై, మండపాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై, కమిటీ సభ్యులు చేయవలసిన విధి విధానాలపై ప్రత్యేక సూచనలు సలహాలను ఇవ్వనున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ప్రతి ఒక్క మండపం కమిటీ సభ్యులలో అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు లేదా కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసి పోలీసులతో సత్సంబంధాలను కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

సఫా పండరి, నీ ఘనంగా సన్మానించిన శ్రీకృష్ణ మందిరం కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 17 అమృత్ తెలంగాణ కుబీర్, గ్రామంలోని కానోబాగల్లీ, నందుగల శ్రీ కృష్ణ మందిరంలో “”””శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగగా”””ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి ఇటీవల “”””డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు”””””అందుకోవడం హర్షించదగ్గ విషయమని, ఆలయ అధ్యక్షులు తిప్ప భోజన్న, కమిటీ సభ్యులు గురు స్వామి పుప్పాల పీరాజి, గంగాధర్ పటేల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గడ్డం పోశెట్టి,ప్యాట



సతీష్,ఓరడి సాయినాథ్,గంధం వినయ్ సాయి,అగ్గు రమేష్,రావుల గంగాధర్, కందూర్ బాబు పలువురు పాల్గొన్నారు

## ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.


## ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

## బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్

డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ – మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా– డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె –ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు



ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ– షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్– పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




## ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com